తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
01 అక్టోబర్2025
పేజీలు : 8





## దుర్గ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మంత్రి శ్రీధర్ బాబు

వార్తా మెయిన్ పేజీలో

## రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు



వార్తా లోపలి పేజీలో

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :**
సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి,అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.



## స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వార్తా మెయిన్ పేజీలో

### వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా

## అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది



వార్తా మెయిన్ పేజీలో

## పాలపిట్ట నీజాడ ఏడా ఎటు పోవాలే నిన్ను జూడ..



అనపురం రమేశ్ గౌడ్
ఎంఏ
సైదాపూర్
(జనం సాక్షి)

పల్లె ప్రకృతిలో గట్లపొంట
అప్పుడెప్పుడో బర్లను గొర్లను
కట్టపొంటి పొలం పొంటీ
షెల్కలల్ల మేపుతుంటే కరెంటు
తీగల మీదనో బర్ల మీదనో
శెట్ల మీదనో ఉండి కనిపించేది
పేరుకు పాల పిట్టనే
ఈకలు మాత్రం నీలి వన్నెలో ఉండి
కనువిందు జేత్తుండే పాలపిట్ట
రాష్ట్ర పక్షిగా పేరుగాంచి
దసరా పండుగ నాడు జమ్మిఆకులు
జేబులేసుకొని సూద్ధమని
సిద్ధమై షేండ్లల్లా షెల్కలల్ల
యుద్ధం చేసిన
పాలపిట్ట కనిపిత్త లేదు ఏడ
ప్రకృతిలో పక్షుల మనుగడ
రాను రాను గగనమే
పాలపిట్ట నీజాడ ఏడా
ఎటు పోవాలే నిన్ను జూడ
కారణం మనిషి తప్పిదమే ఈడ.



### ప్రొఫెసర్ డా. బంగారి స్వామి కి ఆసియా టుడే వారి

## ఇండో - యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్



వార్తా మెయిన్ పేజీలో

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

## జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు



**జగిత్యాల బ్యూరో అక్టోబర్ 1( జనం సాక్షి )**విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ గారు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ,రఘు చందర్,రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు,సైదులు,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ స్టార్ ఆధ్వర్యంలో కుంకుమ అర్చన, అన్నదాన కార్యక్రమాలు



**గంభరావుపేట అక్టోబర్ 01 (జనం సాక్షి** రాజన్న సిరిసిల్ల జిల్లాగం భీరావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో బుధవారం రోజు యంగ్ స్టార్,ఆధ్వర్యంలో 11వ వార్షికో త్సవం సందర్భంగా ఘనంగా పూజలు, కుంకుమార్చన తర్వాత, హెూమం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, అమ్మవారి దయవల్ల ప్రజలందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు, తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాహెబ్ గారి చందు,గుండ్ల రవి పెద్ద మైసమ్మ గారి చందు, నరేష్, నవీన్ కుమార్ చేరాల రాజేష్, గుడ్ల రవి, పిల్లి రాకేష్, ఎం రవి, దినేష్, కాలనీవాసులుభక్తులు పాల్గొన్నారు

# స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ కార్యక్రమం



**గంభీరావుపేట అక్టోబర్01 (జనం సాక్షి):**గంభీరావుపేట మం డల కేంద్రంలోని లింగన్నపేట ఆరోగ్య కేంద్రం లో మరియు సముద్ర లింగాపూర్ ఉప ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లహరి మరియు ఆప్తమాలజి డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యంగా పురుషులు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించరూ . కంటి కి సంబంధించిన వ్యాధులపై చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు . మహిళలకు, గర్భిణీ స్త్రీలకు సంబంధించి రక్తహీనత బిపి థైరాయిడ్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ తేజస్విని డాక్టర్ లహరి సిహెచ్ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మా అనాధ వృద్ధులకు దసరా పండుగ బట్టల పంపిణీ

**గంభీరావుపేట అక్టోబర్01 (జనం సాక్షి):**క్రీస్తు శేషులు కేబి నారాయణరెడ్డి అహల్య దంపతుల జ్ఞాపకార్థం గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు చీరలు డ్రెస్సులు బియ్యం కిరాణా సామాగ్రి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి మిత్రబృందం పంపిణీ చేశారు. కేకే మహేందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి అడ్వకేట్లు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు వంతు సహాయంగా పండగ వాతావరణం వృద్ధుల కన్నులలో మనసులో ఆనందం నింపడానికి వృద్ధాశ్రమానికి చేయూతనివ్వడం అభినందనీ యమని వెళ్ళ బాల్రెడ్డి వృద్ధాశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి అన్నారు.



# మున్నూరు కాపు మూడు వందల మందికి రక్షణ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి) :**మున్నూరు కాపు అంటే చాలా మంది రైతు అని అనుకుంటారని కానీ మున్నూరు అంటే మూడు వందలు కాపు అంటే కావలి లేదా రక్షణ అని అర్థమని, వారు ఉదార స్వభావం కలవారని సహాయం చేసే గుణం ఉన్న వారిని మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం బీర్కూర్ మండల అధ్యక్షులు కంఠం అంబయ్య అన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా పండుగను పురస్కరించుకొని మున్నూరు కాపు నిరుపేదలకు బుధవారం నూతన బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీర్కూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ ఉద్యోగులు దసరా పండగను పురస్కరించుకొని గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. మాట్లాడే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. దీనికోసం గ్రామానికి చెందిన మున్నూరు కాపు ఉద్యోగులు ఒక్కదాటిపై వచ్చి నిరుపేదలకు సహాయ సహకారాలను అంది స్తామన్నారు. ఈ ఏడాది కూడా పదిమంది నిరుపేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశామన్నారు. అనంతరం మేకల గాలు పోచమ్మ గుడి వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలుగు పట్ల శ్రీనివాస్, కార్యదర్శి మల్ దొడ్డి విఠల్, ముఖ్య సహాదారులు మేకల విఠల్, కోశాధికారి కంఠం శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ఇంగు రాములు, అవారి గంగారాం, మేకల రాములు, ఉద్యోగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడాలి



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 1 జనం సాక్షి...**మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలకు జడ్పిటిసికి అభ్యర్థులను నిలిపి గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి తెలిపారు.బుధవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని కార్యకర్తలతో సమావేశమై ప్రతి బిజెపి కార్యకర్త సైనికుడా పని చేయాలని మార్గనిర్దేశకం చేయడం జరిగింది .అనంతరం నూతనంగా ఎన్నికైన కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డిని మండల బిజెపి కార్యకర్తలు,నాయకులు మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర అధ్యక్షు లు రామ్ చందర్రావు,జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ,కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి,జహీరాబాద్ పార్లమె ంట్ మాజీ ఎంపీ బీబీ పటేల్,అరుణ తార,సీనియర్ నాయ ుకులు మురళీధర్ గౌడ్,రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి పైడి ఎల్లారెడ్డి ,కృష్ణారెడ్డి,రాంరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీని వాస్,నాయకులు అంజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరికరాలను అందజేసిన ఎస్ఓటుజీఎం




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 01 (జనంసాక్షి)** : స్వచ్ఛత హి సేవా -2025 లో భాగంగా 'సఫాయ్ మిత్ర సురక్ష శివిర్స్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్జీ-2 ఏరియాలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు పీపీ కిట్స్. సేఫ్టీ గేర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా పరిసర గ్రామాల నుండి అనేక మంది సింగరేణిలో సఫాయి కర్మాచారి, హౌస్ కీపింగ్‌లో విధులు నిర్వహిస్తున్నారని వారంతా తప్పకుండా వ్యక్తిగత పరిరక్షణ పరికరాలను, సేఫ్టీ గేర్‌ను విధిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఆనంతరం కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి సురేష్ బాబు, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, రాధాకృష్ణ, డాక్టర్ మహిపాల్, సీనియర్ పీఓ ఎస్. సాధన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**వీర్నపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ ఖండ శారీరిక్ ప్రముఖ్ నెవురి శివారెడ్డి గారు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ వీర్నపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెద్దమ్మ దేవాలయంలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఖండ శారీరిక్ ప్రముఖ్ నెవురి శివారెడ్డి గారు పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత ,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ జిల్లెల్ల కరుణాకర్, వీర్నపల్లీ ఉపమండల ప్రముఖ్ పిట్ల ఖాజీబాబు , మాడుగుల లింబాద్రి పాల్గొన్నారు.

# ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 1 జనం సాక్షి...** 2025 వానకాలం సీజన్కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్పేట్ గ్రామంలో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని మండల ఇన్చార్జ్ ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ...ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడడం వల్ల ఆరుకాలం కష్టపడిన రైతుల పంటలను నష్టం చేసిందని ఎవరు అధైర్య పడవద్దని ప్రతి చివరి గింజలు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ,సీసీలు దత్తు,రమేష్,నారాయణ,విఓఏ,రైతులు,వివో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్జీ -2 ఏరియా లో 110 శాతం బొగ్గు ఉత్పత్తి

## వివరాలు వెల్లడించిన ఏరియా జిఎం బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 01 (జనంసాక్షి)** : సింగరేణి అర్జీ2 ఏరియాలో 2025\-26 సంవత్సరానికిగాను బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య వివరాలను వెల్లడించారు. 2025\-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 33,96,300 టన్నులకు గాను 37,296,75 టన్నులతో 110శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే సెప్టెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 830000 టన్నులకుగాను 427485 టన్నులతో 52శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.అలాగే ఓవర్ బర్డ్ అని తొలగింపు లక్ష్యాలలో సెప్టెంబర్ మాసానికిగాను కేటాయించిన 3900000 క్యూబిక్ మీటర్లకు గాను 3598056 క్యూబిక్ మీటర్లతో 92శాతం అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27550000 క్యూబిక్ మీటర్లకుగాను 25958655 క్యూబిక్ మీటర్లతో 94 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. ఈ మాసంలో అధిక వర్షాలు కారణంగా ఉత్పత్తి లక్ష్యాలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడడం వల్ల కొంతమేర వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. ఉద్యోగులకు అధికారులకు యూనియన్ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాను . రాబోయే రోజుల్లో మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అలాగే ఉద్యోగులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

# దసరా రోజు హనుమాన్ భగవత్వాజం ఎగరవేయడం ఆనవయితీ



**కథలాపూర్,అక్టోబర్ 1( జనం సాక్షి)** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో దసరా పండుగ రోజున ఏ గ్రామంలో లేని విధంగా విజయ చిహ్నం హనుమాన్ భగవత్ధ్వజం ఎగరవేయడం అనాధిగా వస్తున్న ప్రత్యేక ఆచార సంప్రదాయం. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం గా దసరా పండుగ జరుపుకుంటారు. హనుమంతుడు బలం,ధైర్యం, సేవకు ప్రతీక. హనుమాన్ జెండా ఆ లక్షణాలను సూచిస్తుంది. అర్జునుని రథం పై హనుమంతుడి చిహ్నం ఉండడం విజయాన్ని తెలియజేస్తుంది.విజయదశమి రోజున సాయంత్రం గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక పురోహితులు పూజ చేసిన తరువాత పాత ధ్వజం తీసివేసి నూతన ధ్వజమును విశ్వబ్రాహ్మణ సోదరులు ఎగరవేస్తారు అనంతరం పాత జెండాను ముక్కలు ముక్కలుగా చేసి పైనుండి క్రిందికి వేస్తారు దాన్ని గ్రామస్తులు పోటీపడి మరి అందుకుని దాచుకుంటారు ఆ యొక్క వస్త్రాన్ని దేవుని గదిలో ఉంచి పూజ చేస్తే ఎలాంటి దుష్టశక్తులు ఇంటిలోకి రావని ఆయురారోగ్యాలతో పాటుగా ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రగాఢవిశ్వాసం అంతకు ముందు మైసమ్మ, పెద్దమ్మలకు ఆయుధ పూజ చేసి టెంకాయలు కొడతారు ఈ జెండా ఉత్సవం ముగిసిన వెంటనే గ్రామస్తులు ఊరేంపుగా వెళ్లి జంబి గద్దె వద్దకు ఊరేగింపుగా వెళ్లి శమీ వృక్షానికి పూజలు చేస్తారు. "శమీ సమయతే పాపం శమీ శత్రువినాశని అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శిని" అంటూ శమీ వృక్షం వద్ద అపరాజితదేవిని పూజించి పఠిస్తారు. ఈ శ్లోకం పఠిస్తూ జమ్మి చెట్టుకు ప్రదక్షిణలు చేయడం వల్ల అమ్మవారి కృపతో పాటు శనిదోష నివారణ జరుగుతుందని నమ్ముతారు. తర్వాత శమీ పత్రాలు తీసుకుని ఒకరికి ఒకరు బంగారం(శమీ పత్రం)ఇచ్చుకుని ఆలింగనం చేసుకుని ఆలయ్ బలయ్ చేసుకుంటారు.తదనంతరం దసరా పర్వదినం వేడుకలు ముగుస్తాయి.సిరికొండ గ్రామ ప్రజలు తెలియజేశారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యం విక్రయించాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి)** :ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరిధాన్యం విక్రయించాలని బీర్కూర్ మండల తహసీల్దార్ సాయి భుజంగరావు పేర్కొన్నారు. ఈ సందర్బంగా బీర్కూర్ మండలంలోని పలు గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బైరాపూర్, సాంబాపూర్ గ్రామాలలో గ్రామ డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరకు రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వరి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల గిర్దావార్ విజయ్ కుమార్, ఐకేపీ ఏపీఎం శిరీష, సెంటర్ ఇంచార్జి రాజు, ఐకేపీ సీసీ మహేందర్, సీసీ పందరి, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎస్ఐ సిహెచ్ గణేష్



**ముస్తాబాద్ అక్టోబర్ 01( జనం సాక్షి)**: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద శ్రీ విజయదుర్గ సేవాసమితి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న18 వ వార్షికోత్సవం శ్రీ దేవిశరన్న నవరాత్రోత్సవంలో భాగంగా బుధవారం రోజున అమ్మ భవాని పూజ సందర్భంగా మండల ఎస్ఐ సిహెచ్ గణేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోల కృష్ణ,ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు, కారంగుల వెంకట్ రావు, తలారిఅశోక్,బొబ్బిలి హనుమంతు,తలారి రాజు,జంగ రాములు,గొట్టే మహేష్ అమ్మ భవాని స్వాములు మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ పై బైకు యాత్ర

**ముస్తాబాద్ అక్టోబర్ 1( జనం సాక్షి)**:సూర్యాపేట జిల్లా కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్ దసరా సెలవుల్లో గంజాయి డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ బైక్ యాత్రను చేపట్టాడు 10 రోజులుగా చేపట్టిన యాత్రలో 2000 కిలోమీటర్లు తెలంగాణ వ్యాప్తంగా తిరిగాడు ఈరోజు ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చేరుకుంది. గ్రామస్తులు సుస్వాగతం పలికారు. ముస్తాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్నట్టు ప్రభాకర్ తెలిపారు.



## గుండెపోటులో సీనియర్ జర్నలిస్ట్ సురేంద్రపాల్ మృతి



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 01 (జనంసాక్షి)** : పట్టణములోని సీనియర్ జర్నలిస్ట్, అం దరికి సుపరిచితులు సురేంద్రపాల్ (57) గుండెపోటుతో బుధవారం ఆకస్మి కం గా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం ఇంటి వద్ద కుప్పకూలిపోయాడని దీంతో వారు వెంటనే డిస్పెన్సరీ తరలించగా ప్రథమ చికిత్స చేసి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్స్ తెలిపారని తెలిపారు. సురేంద్రపాల్ కాలనిలోని సీ2 క్వార్టంలో నివాసముంటూ ఈపీ ఆపరే టర్గా ఆర్జీ-2 ఏరి యా ఓసీపీ-3 ప్రాజెక్టులో విధులు నిర్వహించేవారు. మృ తునికి భార్య, ఒకకుమారుడుఉన్నాడు.ఆయనమృతితోకాలనివాసులు,తోటిపాత్రికేయులు నివాళులర్పించారు.

## ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు పరమర్శించిన యఫ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక అక్టోబర్ 1(జనం సాక్షి)** వీణవంక మండలం కేంద్రానికి చెందిన గడ్డం సదానందం కుమారుడు సాయికృష్ణ ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న యఫ్ టీవీ అధినేత సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి బుధవారం రోజున గడ్డం సదానందం కుటుంబన్ని పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామానికి చెందిన బీజేపీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ అఖిల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పేద కుటుంబానికి చెందిన అఖిల్ మృతి చెందడంతో పిల్లల చదువు కోసం పేదరికం అడ్డు కాకూడదని అఖిల్ కుమారుడికి ప్రతినెల స్కాలర్షిప్ ని అందిస్తానని అఖిల్ కుటుంబానికి హామీ ఇచ్చారు. వారి వెంట వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభార్,అమృత ప్రభాకర్, సమీడ్ల చిట్టీ,అప్పని కొమురయ్య, లోకేష్, తాళ్లపెల్లి కుమారస్వామి,తోట్ల సిరిగిరి రాజశేఖర్,పస్తాం కుమారస్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మొర్రాయిపల్లి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**ముస్తాబాద్ అక్టోబర్ 01 (జనం సాక్షి)**: ముస్తాబాద్ మండల కేంద్రంలో , మొర్రాయుపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ సందుపట్ల పద్మ, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, కుటుంబ సమేతంగా బుధవారం సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద పెద్ద బతుకమ్మ లను ఆకట్టుకునే విధంగా బతుకమ్మలు తయారు చేశారు. గునుక పువ్వు, తంగేడు పువ్వు, చామంతి పువ్వు, బంతి రకాల పూలతో మహిళలు బతుకమ్మలు పేర్చి ఆటలు పాటలు పాడుతూ నిత్యం చేస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించారు గౌరమ్మ నిమజ్జనం సందర్భంగా పోయిరా పోయిరా బతుకమ్మ అంటూ మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సందుపట్ల పద్మ అంజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



**చొప్పదండి ,అక్టోబర్ 1 (జనం సాక్షి)**: చొప్పదండి మండ లంలో విజయదశమి దుర్గామాత నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలని ఎస్సై నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం దుర్గామాత మండప నిర్వహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా చొప్పదండి పట్టణం , మండల ప్రజలు దుర్గామాత నిమ్మజ్జన ర్యాలీలను ,నిమ్మజ్జనాలను ఉదయం: 06 గంటల నుండి రాత్రి :10 గంటల్లోపు మాత్రమే జరుపుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత 144 %ంవష్ఱశీఅ% అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకి అనుమతులు లేవనిసూచించారు. శాంతియుతంగా వేడుకలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## కొండాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు పంచిన చిగురు వెంకన్న

**ముస్తాబాద్ అక్టోబర్ 1 (జనం సాక్షి)**:కొండాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా చీరలు డ్రెస్సులు బిజెపి బిసి మెర్చ మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న తన స్వంత ఖర్చులతో చీరలు డ్రెస్సులు ప్రతి సంవత్సరం పండుగ సందర్భంగా ఇవ్వడం ఊరికి సేవ చేస్తూన్న పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వడం చాలా సంతోషము గా ఉంది అని తెలిపారు

## మున్సిపల్ కార్మికుల సేవలతో కాలనీలు పరిశుభ్రం



### పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్స్ పంపిణీలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి) :** మున్సిపల్ కార్మికుల సేవలతో కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని వారి సేవలను గుర్తించడం గర్వనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపాన మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి 40 మందికి రేడియం జాకెట్ లు ఒక్కొక్కరికి రెండు చొప్పున అందించారు అలాగే వర్షంలో నిధులు నిర్వహించే సమయంలో కార్మికులు ఇబ్బందులు ఎదురుకొనవద్దని రైన్ కోట్స్ ల ను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ లో వివిధ విభాగాలలో కార్మికులు విధులు నిర్వహిస్తారని వారికి చక్కటి సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఎలక్ట్రీషియన్ వాటర్ మెన్ బిల్ కలెక్టర్ లకు 40 మందికి రైన్ కోట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు కార్యాలయ సిబ్బంది కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌కు ఎంపికైన శ్రీవాణి కళాశాల విద్యార్థిని లిమ్రా సానియా



సుల్తానాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ గడిమహల్ కు చెందిన శ్రీవాణి కళాశాల విద్యార్థిని లిమ్రా సానియా ఎంబీబీఎస్ అర్హత సాధించారు. శ్రీవాణి జూనియర్ కళాశాలలో బైపిసి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి, లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న లిమ్రా సానియా, వరంగల్ ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. శ్రీవాణి కళాశాలల అధినేత సెక్రటరీ,కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, లిమ్రా సానియాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కాగా సుల్తానాబాద్ గడి మహేష్ కు చెందిన లిమ్రాజ్ సానియా ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు ప్రభుత్వ కాంటాలను సద్వినియోగం చేసుకోవాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి)** :రైతులు ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీర్కూర్ సోసైటీ కార్యదర్శి మల్ దొడ్డి విఠల్ అన్నారు. ఈ సందర్బంగా బీర్కూర్ సోసైటీ పరిధిలోని బీర్కూర్, బరంగ్ ఏడ్గి, కిష్టాపూర్, చించోలి గ్రామాలలో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. అదేవిదంగా మండలంలోని భైరాపూర్, బొప్పాస్ పల్లి గ్రామాలలో భైరాపూర్ సోసైటీ కార్యదర్శి భూమయ్య వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాకుండా మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులో గల సోసైటీ పరిధిలో గల వీరాపూర్, అన్నారం గ్రామాలలో సోసైటీ కార్యదర్శి జాకీర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అలాగే దామరంచ గ్రామంలో దామరంచ సోసైటీ కార్యదర్శి వెంకటేష్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిధాన్యం 2 వేల 389రూపాయలు, 2 వేల 369 రూపాయల మద్దతు ధరను అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో సోసైటీల సిబ్బంది కొట్టం నారాయణ, కర్ణం మమ్మాయి పోశెట్టి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి** :భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా బుధవారం రామగుండం శాఖ కార్యాలయంలో యూనియన్ ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.1964వ సంవత్సరంలో ముంబైలో ఆవిర్భవించడం జరిగిందని,ఈ యూనియన్‌కు మొదటి ఆల్ ఆలిండియా అధ్యక్షులు దేవ్‌ముద్ బద్రి తొలి అధ్యక్షత వహించారని అన్నారు.ఆనాటి నుండి ఈనాటి వరకు ఏజెంట్ల హక్కుల కొరకు పోరాడుతూనే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యనిర్వాహణాధికారి గోపతి మల్లేష్, జోనల్, డివిజన్, బ్రాంచ్ ఐసియు నాయకులు ఆకుల సురేష్, జేవీ రమణారావు, చింతల శ్రీనివాస్, గుడికందుల రవి, పోలే రాజు, చింతం శ్రీనివాస్, కొండపాక శ్రీధర్, వి.తిరుపతిరెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, వై.శివప్రసాద్, పి.నగేష్, కొల్లూరీ మహేష్, బత్తుల మహేష్, కట్ట శ్రీనివాస్, సత్యనారాయణ, రవికాంత్, శ్రవణ్, దుర్గరావు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పెన్నిధి బిరుదు రాజమల్లు

### ఘనంగా బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి) :** పేద బడుగు బలహీనవర్గాల పెన్నిధి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన బిరుదు, రాజమల్లు కాసవిగ్రహం వద్ద విజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల నేత బిరుదు రాజమల్లు 75 జయంతి కుటుంబసభ్యులతో, స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పెద్దపల్లి నియోజకవర్గం అభిమానం సంపాదించుకున్న నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంధాలయం చర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత దన్నాయక్ దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకులు,గాజుల రాజమల్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్ రావు,బిరుదు సమతా కృష్ణ, బిరుదు శ్రీనివాస్, బిరుదు సుశీల, కుమార్ కిషోర్, వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రామన్న, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, కోట శ్రీనివాస్, న్యాతరి దేవేందర్,డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని సందర్శించిన



### మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నరహరి

**గోదావరిఖని, జనంసాక్షి** :స్థానిక మాతంగి కాంప్లెక్స్‌లో మాల సంఘం టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని బుధవారం మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువొక్కటే మార్గమని సూచించారు.ఈ సూత్రాన్ని 100,150 సంవత్సరాల క్రితం పూలే దంపతులు,అంబేద్కర్ తెలుసుకుని పాటించారని నరహరి పేర్కొన్నారు. సంఘ సంస్కర్తలుగా,రాజ్యాంగ నిర్మాతలుగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉన్న యువతకు ఇలాంటి లైబ్రరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి లైబ్రరీల అవసరం ప్రస్తుతం చాలా ఉందని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతీ డివిజన్లో కూడా ఒక్కో లైబ్రరీని ఏర్పాటు చేయాలని సూచించారు.ఇలాంటి కమ్యూనిటీ లైబ్రరీ ఏర్పాటు ఆలోచన రావడమే గొప్ప విషయం అని, ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడం మరీ మరీ గొప్ప విషయమ న్నారు. పరిషత్ అధ్యక్షులు, రిటైర్డ్ ఎస్ఐ ఎరుకల లక్ష్మణ్‌రావు నిర్వాహకులను అభినందిస్తూ లైబ్రరీలో సమకూర్చాల్సిన పుస్తకాల కోసం 10 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.మొదటిసారి లైబ్రరీ సందర్శనకు వచ్చిన నరహరిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన పరిషత్ ప్రధాన కార్యదర్శి జూపాక పోచం, పెద్దపల్లి ఉద్యోగ సంఘం టీం జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేశం, కోశాధికారి నరేష్, మాలసంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, పట్టణ అధ్యక్షులు సోగ్గాల వెంకన్న, అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, ముక్క సుదర్శన్, సంకే అశోక్, పిట్టల వెంకటి, అందుగుల లింగయ్య, దాసరి రామస్వామి, ఎరుకల లింగమూర్తి, పంజ అశోక్, పర్శ వినేష్, దాసరి రమేష్, సంబోజు మల్లయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూపెల్లి సుమిత్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**గోదావరిఖని, జనంసాక్షి** :జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు నిమిత్తం బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డీసీపీ కరుణాకర్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు, రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ,పి.జి(గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి,అంతర్గం,ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు.మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 2న గాంధీ జయంతి సందర్బంగా మాంసం విక్రయాలు జరుపరాదు



**గోదావరిఖని, జనంసాక్షి :**అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మాంసం విక్రయాలు జరపకుండా దుకాణాలు మూసి ఉంచాలని రామగుండం నగరపాలక సంస్థ నోటీసులు జారీ చేసింది.ఆదేశాలు ఉల్లంఘించి మాంసం విక్రయాలు జరిపితే ఆయా దుకాణదారుల లైసెన్స్‌లు రద్దుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసుల్లో పేర్కొన్నారు.రోడ్లపై పశువులు తిరుగకుండా..రోడ్లపై పశువులు తిరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) అండ్ కమిషనర్ (ఎఫ్ఎసి)రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి ) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్లపై తిరుగుతున్న పశువులను సంజయ్‌గాంధీనగర్ గోశాలకు తరలించామని తెలిపారు.యజమానులు నగరపాలక సంస్థ కార్యాలయంలో రూ.4వేలు అపరాద రుసుముతో పాటు గోశాల నిర్వాహకులకు నిర్వహణా ఛార్జీలు రోజుకు రూ.200 చొప్పున చెల్లించి వాటిని తీసుకెళ్లవచ్చని తెలిపారు.స్వచ్ఛతా హీ సేవా..స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆస్తుల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.నగరపాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు చేయించి వాటిని శుభ్రం చేశారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## 35వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :** పోచారం మున్సిపాలిటీలోని సుప్రభాత్ టౌన్‌షిప్ కొర్రెములలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్(టాస్కా) ఆధ్వర్యంలో 35 వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం"అధ్యక్షులు బంగారి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలోవయోవృద్ధులైన జె.కొమురయ్య ,ఎస్.సత్యనారాయణలకు శాలువలతో సన్మానించారు.ఈ సమావేశం ఉద్దేశించి టాస్కా కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించాలని 1990లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతిపాదన మేరకు 1991 అక్టోబర్ 1 నుంచి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం జరుపుతున్నారు. వయోవృద్ధులు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తూ, ఉప్పు,పంచదార, క్రొవ్వు పదార్థాలు తక్కువ మోతాదులో తీసుకోవాలని, తగిన వ్యాయామం, నడక కొనసాగించాలని, ప్రతి రోజు 7 నుంచి 8 గంటలు నిద్రించాలని, వృధ్యాప్యం అనివార్యం కనుక ఎక్కువ సమయం బంధు, మిత్రులతో సమయం గడుపుతూ ప్రశాంత జీవితాన్ని గడపాలని, తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 40లక్షల మంది వృద్ధులు ఉన్నారని, ప్రతి ఐదు వయో వృద్ధుల కుటుంబాలలో ఒక కుటుంబం ఆస్తులు కోల్పోయి,ఆదరణ లేక బాధ పడుతున్నారు. తల్లిదండ్రులు,వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007 పటిష్టంగా అమలు పరచాలని,కనుక రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక అధికారి నియమించి నిధులు కేటాయించి, ప్రతి గ్రామంలో వృద్ధుల మనో వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వృద్ధులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వాలు వయోధికులకు,రైలు,బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాలని, ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులలో అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్య చికిత్స చేయాలని, తల్లి తండ్రులను పోషించలేని వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్కా అధ్యక్షులు బంగారి రాజయ్య, కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,కొట్టే మల్లయ్య ఎం.రాజనర్సు, సత్యనారాయణ, లక్ష్మినారాయణ,ఏ.ప్రభాకర్,చుక్కల నర్సయ్య, హరనాథ్, ప్రతాప్‌సింగ్, సర్జిత్‌సింగ్, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఎన్నికలు ప్రశాంతంగా

### నిర్వహించుకుందాం..ఎంపిడివో సత్తయ్య

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 01, (జనంసాక్షి) :జరుగబోయే ఎన్నికలలో అందరం కలిసికట్టుగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకుందామని ఎల్లారెడ్డిపేట ఎంపిడివో సత్తయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడివో సత్తయ్య వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులతో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు-2025 నియమావళిలో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సమావేశం నిర్వహించారు. నాయకులందరు ఎన్నికలు ప్రశాంతంగా జరుగడానికి అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమావళిని పాటించాలని బ్యానర్లు, మైక్‌లు ఉపయోగించకూడదన్నారు. అవసరమైతే ఆర్డీవో అనుమతితో మైక్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రజాసామ్య పద్ధతిలో నియమనిబంధనను పాటిస్తూ ఎన్నికలు మనమంత కలిసికట్టుగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఆకుల మురళిమోహన్‌గౌడ్, రాంరెడ్డి, కానపురం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దంపతులు



**మంథని, (జనంసాక్షి) :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్టణంలోని హనుమాన్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాతను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%-% శైలజ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%-%శైలజ దంపతుల ను సన్మానించారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోనీ హనుమాన్ ఆలయం, కమాన్ పూర్ గ్రామంలో సుభాష్ నగర్ లో, కిష్టంపల్లె హనుమాన్ ఆలయంలో, బాపూజీ నగర్ లో, చత్రపతి శివాజీ యువసేన, గుండారం గ్రామంలో భవాని యూత్, రాజేందర్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాతలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను సన్మానించారు.

## దుర్గామాత హెూమంలో సీఐ దంపతులు



**రామగుండం, జనంసాక్షి :**అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఆలయంలో నిర్వహించిన హెూమంలో అదే గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో సిఐడి విభాగంలో సీఐగా పనిచేస్తున్న కొలిపాక స్రవంతి-శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.యూత్ సభ్యులు గత పది సంవత్సరాలుగా దుర్గామాతను ప్రతిష్టించి ఉత్సవాలు జరపటం అభినందనియమని. మాతదయతో గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని వేడుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి కొలిపాక శరణ్య-మధుకర్‌రెడ్డి, దుర్గభవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాడీబిల్డర్ ప్రణయ్‌కుమార్‌ను సన్మానించిన గౌతం

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని టి-జంక్షన్ వద్ద వున్న జిమ్‌లో బాడీబిల్డర్ ప్రణయ్ కుమార్‌ను వెయిట్ అకాడమీ వ్యవస్థాపకుడు అమంచ గౌతమ్ సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎండి సాజిద్‌బాబా, వెంకటేష్, శ్రావణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో ఛండీ యాగం



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక పవర్‌హౌస్‌కాలనీలోని దుర్గామాత ఆలయంలో దుర్గా నవరాత్రుల సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ..దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆశోకాచార్యులు, పార్థు శర్మతో చండీ యాగం ఘనంగా నిర్వహించారు. యాగంలో అర్చన-సంతోష్‌రావు అంబటి దంపతులు, ఈశ్వర్‌రెడ్డి-ఉమారాణి, రవీందర్-సుజాత, రాజయ్య- స్వరూప, సంపత్- అనిత, ఆలయ కమిటీ సభ్యులు రమేష్, మహేష్‌బాబు,సాయిశివాజీ తదితరులు పాల్గొన్నారు. భక్తులందరూ దుర్గామాత కటాక్షం పొందాలని ప్రార్థనలు చేశారు.

## మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి):**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మైత్రి టవర్‌లో జయపాలన్న మిత్రమండలి సభ్యులు బొల్లినేని సుజన్‌రావు, దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొత్త జయపాల్ రెడ్డి మున్ముందు మరిన్ని పదువులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినప్పటికి కొత్త జయపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. కొత్త జయపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో, గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయపాలన్న మిత్రమండలి సభ్యులు, జయపాల్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి)** : మంథని నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్ సతీమణి శ్యామల ఇటీవల అనారోగ్య రిత్య ఆపరేషన్ కాగా.. మంత్రి శ్రీధర్ బాబు బుధవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతన్ని మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు.. అభినందనీయం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఇప్పటివరకు 80 లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. గత శివరాత్రి పర్వదినం రోజున వంద మంది నిరుపేదలకు సహాయం చేసే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. అలాగే ఇప్పటివరకు ఎందరో నిరుపేదలకు ఆపద కాలంలో సహాయ సహకారాలు అందించాలని వారి శ్రమ వృధా పోదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయుతనందించడంలో హెల్పింగ్ హ్యాండ్స్ మరింతగా ముందుండాలని సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేసే సేవా కార్యక్రమాలకు మా వంతుగా సంపూర్ణ సహకారం ఉంటుందని వెల్లడించారు.

## చిన్ముద్ర సేవా ట్రస్ట్ జాతీయ సలహాదారులుగా లింగం గురుస్వామి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి) :** అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవ ట్రస్ట్ జాతీయ సలహాదారులుగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన గుడికొండ లింగం గురుస్వామి ఎన్నికయ్యారు. బీర్కూర్ మండలంలో అయ్యప్ప సేవా సమితి వ్యవస్థాపకులలో ఒకరైన లింగం గురుస్వామి 1995వ సంవత్సరంలో అయ్యప్ప మాలధారణ చేపట్టారు. ఇప్పటి వరకు అయన 25 సార్లు మాలధారణ చేసిన మొట్ట మొదటి మాలధారణ స్వామిగా గుర్తింపు పొంది, చెడు వ్యసనాలు, చెడు మార్గాలు మంచివి కావని, అయ్యప్ప మాలధారణ చాలా మంచిదని చెప్పి, ఎందరినో భక్తి మార్గం వైపు నడిచే విధంగా ప్రోత్సహించిన మహా మార్గనిర్దేశకుడు అయన. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనను జాతీయ సలహాదారుగా నియమించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గతం కంటే తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.

## బాశెట్టి హరీష్‌ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం



**మెట్ పల్లి అక్టోబర్1, (జనం సాక్షి)**ఇటీవలే జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యుడిగా గెలుపొందిన బాశెట్టి హరీష్ ను దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి,పట్టణ ఆర్యవైశ్య సంఘం ఘనంగా సన్మానించింది ఈ సందర్భంగా మైలారపు రాంబాబు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో మా మెట్పల్లి పట్టణానికి చెందిన మా ఆర్యవైశ్యులు హరీష్ కు అవకాశం కల్పించిన జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ మరియు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు కి మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ కుమార్,వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్,పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్మి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ,చకినం కేదారినాథ్,మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్, చిట్టి మిల్లి శ్రీనివాస్,జొన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద వైభవంగా కుంకుమార్చన

**నిజాంసాగర్ అక్టోబర్ 1 (జనంసాక్షి)** నిజం సాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో బుధవారం నాడు దుర్గామాత మండపం వద్ద మహిళలు ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒక రూపంలో అమ్మవారికి అలంకరణ చేసినట్లు తెలిపారు. అనంతరం మండపం వద్ద కమిటీ ఆధ్వర్యంలో మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బుడిమే ప్రవీణ్, పురోహితుడు జంగం భరత్, సభ్యులు మన్నె మైసయ్య గ్రామస్తులు బంటు రాజప్ప, సప్పెటి బాలు, రజనీకాంత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో గోల్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో లక్కీడ్రా

## ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేతులమీదుగా బహుమతుల పంపిణ



**మెట్ పల్లి అక్టోబర్ 1,(జనం సాక్షి)**మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్. నిర్వాహకులు ఏర్పాటుచేసిన లక్కీ డ్రా లో భాగంగా భక్తులకు బహుమతులు కేటాయించి డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఇందులో భాగంగా మొదటి బహుమతినీ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లక్కీ కూపన్ ఓపెన్ చేసి విజేత పేరు ప్రకటించగా ఎలక్ట్రిక్ స్కూటీ పట్టణానికి చెందిన మదన్ కుమార్ ప్రజ పత్ ను అదృష్టం వరించింగా అధ్యక్షుడు ఏశమేనీ గణేష్ యూత్ సభ్యులతో కలిసి విజేతకు ఎలక్ట్రిక్ స్కూటీని అందజేశారు. అలాగే రెండు, మూడు బహుమతులు రెండు ప్రెషర్ కుక్కర్లు, 21 మందికి హాట్ బాక్సులు, 50 మందికి అమ్మవారి చీరలు నిర్వాహకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో పాటు 19 వ వార్డు ఇంచార్జ్ న్యాయవాది ఆకుల ప్రవీణ్, ఆకుల మానస, ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, గోల్ హనుమాన్ యూత్ అధ్యక్షుడు ఎశమేని గణేష్, ఉపాధ్యక్షుడు బిజనపల్లి మనోహర్, ప్ర ధాన కార్యదర్శి కనికరపు ప్రవీణ్, బిజినపల్లి శ్రీనివాస్, రామగిరి కార్తీక్, సాయి రోషన్, మారంపల్లి రాజు, తాళ్లపల్లి కృష్ణా గౌడ్, నగురి శ్రీనివాస్, ఎండి కాజా, బజరంగ్ తడాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నిజాంసాగర్ అక్టోబర్ 1 (జనంసాక్షి)**

నిజం సాగర్ మండలంలోని అచ్చంపేట సహకార సంఘం పరిధిలో ఐకెపి కేంద్రాల ద్వారా బుధవారం నాడు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు కార్యదర్శి సంగమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట సహకార సంఘం పరిధిలోగల బ్రాహ్మణపల్లి ,నర్వ, మాగి, నిజంసాగర్, కోమలంచ, గలీపూర్, గిర్నీ తండా,సుల్తాన్నగర్, మాల్లూరు తండా, లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు ప్రభుత్వం మద్దతు ధరగా క్వింటాలుకి ఏ గ్రేడ్ ధాన్యానికి 2389. రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్ర ద్వారా ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి. ఆయా గ్రామాల సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 01 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని పీపీసీ పెద్ద కొడప్గల్, కాస్లాబాద్ 1, కాస్లాబాద్ 2, శాంతాపూర్, సీతారాంపల్లి 1, సీతారాంపల్లి 2 కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ బీ. సందీప్ కుమార్ మాట్లాడుతూ.. వరి గ్రేడ్ ఏ రకానికి క్వింటాలకు 2389 రూపాయలు, గ్రేడ్ బి కి 2369 రూపాయలు మద్దతు ధర ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంజీవ్, శంకర్, లలిత, నరసయ్య, రైతులు ఉన్నారు.

# బొల్లారం గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 1 జనం సాక్షి**...మండలంలోని బొల్లారం గ్రామంలో సెప్టెంబర్ 30 అక్టోబర్ 1 తేదీలలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని బొల్లారం హై స్కూల్ పాఠశాల పిటీ సుకుమార్ తెలిపారు. ఈ కబడ్డీ టోర్నమెంటులో 45 టీములు పాల్గొన్నా యని అందులో బొల్లారం గ్రామానికి చెందిన టీం మొదటి బహుమతి గెల్చుకోగా గుడివెనుక తండా గ్రామం రెండో బహుమతి గెలుచుకోవడం జరిగింది. కబడ్డీ ఆర్గనైజర్స్ ఆర్ల బాబు, బెస్త కుమార్,శెట్టి బాబు,నీలకంఠ విట్టల్,కళ్ళంపేట కృష్ణలు కొనసాగారు.మొదటి బహుమతిని కళ్ళెంపేట సాయిలు 20000 ఇవ్వగా రెండో బహుమతి బద్దిగారి ప్రభు గౌడ్ అందజేయడం జరిగింది. ఈ కబడ్డీ టోర్నమెంట్లో పీటీలు సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాల పిటీలు పాల్గొనడం జరిగింది.

# రికార్డు స్థాయిలో ఎంసిహెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** సెప్టెంబర్ నెలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరీగాయనిలి,ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు.గతంలో సరాసరి ఓపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఓపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఓపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు.గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు.గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు.గతంలో టిఫ్ఫా స్కానింగులు ,2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# బరంగ్ ఏడ్గిలో ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 116 మంది సభ్యులు గణ వేష ధారణతో గ్రామంలో ఊరేగింపుగా పద సంచలనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనవాసి కల్యాణ్ దక్షిణ మధ్య సంఘటన మంతి శివ రామ కృష్ణ విచ్చేశారు. అనంతరం అయన తన అమూల్య సందేశాన్ని భారత దేశ ఐక్యత గురించి మరియు సంఘం ఆవిర్భావం జరిగిన క్రమము గురించి చక్కగా వివరించారు. సంఘం 1925 వ సంవత్సరం లో స్థాపించబడింది. నేటికి విజయ వంతంగా 100 సంవత్సరములు పూర్తి అయినవని తెలిపినారు. ప్రతి కుటుంబం సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన నియమాలని అనుసరించాలని తెలిపినారు. భారత దేశ కుటుంబ వ్యవస్థ ఐక్యత, ప్లాస్టిక్ రహిత పర్యావరణం, తీర్థ యాత్రలు సందర్శన, స్వదేశీ వస్తువులు వినియోగం, కుల రహిత సమాజ నిర్మాణం మరియు అఖండ భారత నిర్మాణం జరగాలని తెలిపారు. దేశ విపత్కర సమయాలలో సంఘం పోషించిన పాత్రను మరియు సేవా కార్యక్రమాలు జరిగిన తీరు చక్కగా వివరించారు..సంఘం చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం నేటి ఉదయం వంద రూపాయల నాణెం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.రేపు నాగపూర్ నందు ఉదయం 7:40 గంటలకు సారంగ్చలక్ మోహన్ భగవత్ జీ గారి ప్రసంగం ఉంటుందని దీనిని అందరూ వీక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఇందూరి గంగాధర్, కులకర్ణి గణేశ్ రావు పంతులు మరియు పెద్ద మొత్తం లో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ర్యాలీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(జనంసాక్షి).**నేడు దసరా పండుగ సందర్భంగా ముందస్తుగా బుధవారం భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో వేములవాడలో ఎద్దుల బండ్ల ర్యాలీని నిర్వహించారు.ప్రతాప రామకృష్ణ,భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, నాయకులు జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేములవాడ పట్టణ పురవీధుల్లో ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించగా స్థానికులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.భారతదేశంలో దసరా ఉత్సవాలు కేవలం బెంగాల్ రాష్ట్రానికే పరిమితం కాగా, ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు.భవిష్యత్ తరాలకు తెలంగాణ రైతాంగం,వ్యవసాయం, సంస్కృతి సాంప్రదాయం తెలియజేసేందుకు 25 ఏళ్లుగా ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రైతులు పండించిన పంటలను గతంలోఎద్దుల బండ్లపై తీసుకొచ్చుకునే వాళ్ళని అన్నారు. పట్టణ పురవీధులలో ముందుగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించగా వాటి వెనకాల ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల లిఅదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్‌లి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు,రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి,అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారిగా ఎంపిక



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు .సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు.2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

# కమాన్పూర్ ఎక్స్‌రోడ్‌లో వాహనాల తనిఖీ



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** కమాన్ పూర్ ఎక్స్ రోడ్ లో బుధవారం వాహనాలు తనిఖీ చేసిన ఎస్ ఐ ప్రసాద్,జిల్లాలో జడ్పి టిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు ఉన్నం దున ఎన్నికల కోడ్ అమలు కావడంతో రామగుండం కమిషనర్ సిపి అంబర్ కిషోర్ జ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రి 10 తరువాత 144 సెక్షన్ అమలు

## ఎస్సై మధూకర్




**ఎలిగేడు,అక్టోబర్ 30(జనంసాక్షి) :** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, ఎలిగేడు మండలం పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు దుర్గామాత నిమజ్జనం ర్యాలీలను నిమజ్జనాలను, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు మాత్రమే జరుపుకోవాలని ఎస్సై మధూకర్ తెలిపారు.రాత్రి 10 తరువాత 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులు లేవని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నిబంధనలు ప్రజలు పాటించాలని సూచించారు.

# దుర్గామాత పూజల్లో కాంగ్రేస్ నాయకులు



**ఎలిగేడు,అక్టోబర్ 30(జనంసాక్షి)** : ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో బుధవారం, దుర్గామాత ఉత్సవాలలో, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు కాంగ్రెస్ పార్టి నాయకులు ,మిత్రులతో కలిసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దుర్గామాత భక్తులు సంతోష్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో దుర్గామాత భక్తులు ,కాంగ్రేస్ పార్టీ నాయకులు,అభిమానులు,తదితరులు ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన

# గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వాములు



**బోధన్, అక్టోబర్ 1 ( జనంసాక్షి ) :** శ్రీశ్రీశ్రీ ష.బ్ర. గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వా ములు వారాణసీలోని ప్రతిష్ఠాత్మక శ్రీ సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం లో నిర్వహించిన వేదాంత ఆచార్య పరీక్షల్లో దేశవ్యాప్తంగా మొదటి ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించారు. మహాస్వాములు కేవలం మొదటి ర్యాంక్ మాత్రమే కాకుండా మూడు సువర్ణ పతకాలు సంపూర్ణానంద సువర్ణ పతకం, స్వామి మాధవాచార్య సువర్ణ పతకం,, అన్నదా ప్రసాద్ ముఖర్జీ సువర్ణ పతకం గెలుచుకుని అరుదైన ఘనతను అందుకున్నారు. అయితే ఈ మైలురాళ్లు 1973: కాశీ జగద్గురు డా. చంద్రశేఖర శివాచార్యులు మూడు సువర్ణ పతకాలు, 1996: శ్రీశైల జగద్గురు డా. చెన్నసిద్ధరామ్ పండితారాధ్య శివాచార్యులు రెండు సువర్ణ పతకాలు, 2025: మూడు దశాబ్దాల తర్వాత గురుసిద్ధ మణికంఠ శివాచార్యులు మూడు సువర్ణ పతకాలు సాధించారు. ఈ విజయంతో కాశీ, శ్రీశైలం తరువాత మన తెలంగాణ ముద్దుబిడ్డగా, బోధన్ మఠాధిపతి, మహారాష్ట్రలోని లక్ష్మీ దహివడి%-%బార్శీ త్రిమఠాధ్యక్షులుగా ఉన్న గురుసిద్ధ మహాస్వాములు ఈ గౌరవకర సంప్రదాయాన్ని కొనసాగించారు. ప్రత్యేకత ఏంటంటే ఈ ముగ్గురు సువర్ణ విజేతలూ ఒకే గురుకులమైన కాశీ పీఠ విశ్వరాధ్య గురుకులం పూర్వవిద్యార్థులు కావడం గమనార్హం. కాగా, అకోబర్ 8వ తేదీన ఈ సువర్ణ పతకాలను ఉత్తర్ ప్రదేశ్ గవర్నర్ అనురాధాబేన్, విశ్వవిద్యాలయకులపతి పరీక్షా అధికారులు ప్రదానం చేయనున్నారు.

# ఖథ్గాంలో..కాలుజారి పడి బాలుడి మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఖథ్గాం గ్రామంలో ప్రీతం (7) అనే బాలుడు ఇంట్లో కాలుజారి పడి బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం ఖథ్గాం గ్రామానికి చెందిన గంగభూషణ్ (డీలర్) కుమారుడు ప్రీతం (7) 3వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఆడు కుంటున్న సమయంలో ఆకస్మాత్తుగా కింద పడిపోయాడని, దీంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే నిజామాబాద్ కు చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలియడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.



# ఉప్పు సంతోష్ ను సన్మానించిన రామాలయం దేవిమాత కమిటీ

**బోధన్, అక్టోబర్ 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ రామాలయం మందిరంలోని దుర్గమాత నవరాత్రులు సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పు సంతోష్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పు సంతోష్ తో పాటు పట్టణ సిఐ వెంకటనారాయణ, ఆకుల శ్రీనివాస్, బీర్కూర్ బుజ్జి, మాసుల శ్రీనులను సైతం సన్మానించారు.

# బోరు మోటార్లకు మరమ్మత్తులు



**నిజంసాగర్ అక్టోబర్ 1 (జనంసాక్షి)** నిజం సాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో పలు కాలనీలో బోరు మోటర్లు చెడిపోయి నీటి ఎద్దడి తీవ్రమవడంతో గ్రామస్తుడు బుడిమే మైసయ్య స్పందించి తన సొంత ఖర్చులతో రెండు బోరు మోటార్లను మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొన్ని కాలనీలో నీరు లభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో తన సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో మరమ్మతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా వైభవంగా అమ్మవారి పల్లకి సేవ

**పిట్లం సెప్టెంబర్,01(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహిషాసురుడు అనే రాక్షసునితో 9 రాత్రుల యుద్ధము చేసిన దుర్గాదేవి అతనిని వధించి విజయం పొందిన శుభ సందర్భమే విజయదశమి దసరా పండుగ అని గంగన్న పంతులు తెలిపారు. దుర్గాదేవి విజయానికి గుర్తుగా ప్రజలంతా దేవీ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఒక్కో రోజు ఒక్క రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రత్యేకం అన్నారు హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా పిట్లం అయ్యప్ప ఆలయంలో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మ ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని నిర్వహించారు అనంతరం అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ శాస్త్ర ట్రస్టు సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కన్నుల పండుగగా శ్రీ దుర్గామాత నిమ్మజ్జనం



**కథలాపూర్, అక్టోబర్ 1(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో కన్నులపండుగగా అంగరంగ వైభావముగా శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహించి బుధవారం రోజున దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమంలో మహిషాసురు మర్దన మరియు బేతాళ వేషాలు నృత్య కళాకారుల ఆనంద ఉత్సవాల మధ్యన గ్రామంలో దుర్గాదేవి శోభయాత్ర నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పవర్ బాయ్స్ నిర్వహించరు. మరియు అమ్మవారి లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది ఈ లడ్డు వేలం పశ్చిమట్టల శ్రీను 15000 రూపాయాలకు దక్కించుకోవడం జరిగింది భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పవర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి నవరత్రి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనడం జరిగింది

# అమ్మవారి శావని ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**రాయికల్ అక్టోబర్1 (జనం సాక్షి) :**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోనిహనుమాన్ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి శావని అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంబారి వెంకటేష్ చేయించగా అట్టి పల్లకీ ని ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో హనుమాన్ కమిటీ సభ్యులు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా చండీయాగం



**రాయికల్ అక్టోబర్ 1(జనం సాక్షి):**రాయికల్ పట్టణంలోని శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన చండీయాగం భక్తుల్ని ఆకట్టుకుంది. ఉదయం నుండి ప్రారంభమైన యాగ కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేదపండితుడి మంత్రోచ్చారణల నడుమ జరిగిన యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులందరికీ యాగ దర్శనం కనుల విందుగా నిలిచింది. సమితి సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలను అందజేశారు.